18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం | 3 సెప్టెంబర్ 2024 | పేజీలు 9

## అక్టోబరు 8న గరుడ సేవ దృష్ట్యా తిరుమలకు ద్విచక్ర వాహనాలు నిషేధం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో శ్రీవారికి అత్యంత ప్రియమైన గరుడసేవ రోజున భారీగా విచ్చేసే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అక్టోబరు 8న టీటీడీ రెండు ఘాట్ రోడ్‌లలో ద్విచక్ర వాహనాల



రాకపోకలను నిషేధించింది. ఈ సంవత్సరం తిరుమలలో వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుండి 12వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. అక్టోబర్ 8న ముఖ్యమైన గరుడసేవ నిర్వహించనున్నారు. కాబట్టి అక్టోబర్ 7న రాత్రి 9 గంటల నుండి అక్టోబర్ 9 ఉదయం 6గంటల వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలు అనుమతించబడవు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాలని కోరుతోంది.

# విచ్చలవిడిగా వెలసిన ప్రైవేటు మెడికల్ ల్యాబ్‌లు



- అర్హత లేకున్నా పరీక్షలు నిర్వహణ...
- పేదల రక్తం పీలుస్తున్న వైనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో ప్రజలు చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యులను సంప్రదించడం... వెనువెంటనే రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేయించడం తప్పనిసరిగా మారుతోంది.దీనిని ఆసరాగా తీసుకుని కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేటుల్యాబ్‌లు ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. సుమారు చిన్నా, పెద్ద ప్రైవేటు ఆసుపత్రులు పట్టణంలో చాలా ఉన్నాయి. కొన్ని ఆసుపత్రులకు అనుబందంగా ల్యాబ్‌లు నిర్వహిస్తుండగా, మరికొన్నింటిని సొంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100కు పైగా ల్యాబ్‌లున్నట్లు అంచనాలున్నాయి. అధిక శాతం ల్యాబ్‌లలో వైద్య ఆరోగ్య శాఖ నిర్ధేశించిన నియమావళిని పాటించిన దాఖలాలు ఉండడం లేదు. దీంతో ప్రతీ నిత్యం రోగులు రూ. వేలల్లో ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అనుమతి లేని ల్యాబ్‌లలో దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. రోగుల అమాయక తత్వమే పెట్టుబడిగా కొంతమంది ప్రైవేటు డాక్టర్లు రోగి రావడమే ఆలస్యం అవసరం ఉన్నా లేకున్నా కనీసం రోగి చెయ్యి పట్టుకోకుండానే రోగం ఏమిటో అని తెలుసుకోకుండానే మలేరియా, టైఫాయిడ్, డెంగీ అని రాస్తున్నారు. సొంత డయాగ్నొస్టిక్, సొంత ఔషధ దుకాణాలు డాక్టర్లే పెట్టుకుని వాళ్ల దగ్గరే రక్త పరీక్షలు చేస్తూ మొండిగా వ్యవహరిస్తున్నారు. వైద్యులు డయాగ్నస్టిస్ సెంటర్ నుండి 50 శాతం వచ్చే కమిషన్లకు ఆశ పడి టెస్టులు పేరుతో అమాయక పేదల రోగాలకు నిలువ దోపిడి చేస్తున్నారు. అసలే విజృంభిస్తున్న విష జ్వరాలు. సీజన్ వ్యాధులతో పల్లెలకు పల్లెలు మంచాన పడుతున్న దుస్థితి ఏర్పడుతోంది. రోగులకు టెంపరేచర్ వస్తే డెంగీ, మలేరియా, టైఫాయిడ్ అనే భయంతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. "కుప్పం పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎంబీబీఎస్ వైద్యులు వల్లే డయాగ్నస్టిక్ సెంటర్లు, మందుల షాపులు నందు అనుభవం లేని వారు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారికి రాజకీయ నాయకులు అండదండలు నిండుగా ఉన్నాయంటున్నారు. పట్టణ చుట్టపక్కల గ్రామాల ప్రజలు ఆర్ఎంపీలు తమ దగ్గరకు వచ్చే రోగులను వైరల్ జ్వరాల పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అక్కడ అడుగుపెట్టే రోగులకు ఆ పరీక్ష ఈ పరీక్ష అని చుక్కలు చూపిస్తున్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా డయాగ్నస్టిక్ సెంటర్లు, ఫార్మసీలు నడిపిస్తున్నా సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రముఖులు అంటున్నారు."

**అనుమతితో కొన్ని...లేకుండా మరికొన్ని:-** నియోజకవర్గ కేంద్రమైన కుప్పం, గుడుపల్లి, శాంతిపురం, రామకుప్పంలాంటి మండలాలు ఇతర ప్రాంతాల్లో సైతం సుమారు పదుల సంఖ్యలో ల్యాబ్‌లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అనుమతి పొందిన ఆసుపత్రులకు అనుబందంగా కొన్ని ల్యాబ్‌లు ఏర్పాటు

మిగతా 2లో

### పరిశ్రమల్లో భద్రత ప్రమాణాల నిర్వహణకు

## యాజమాన్యాలు అధిక ప్రాధాన్యతనివ్వాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పరిశ్రమల్లో భద్రత ప్రమాణాల నిర్వహణకు యాజమాన్యాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలకు సంబంధించి పరిశ్రమల యజమాన్యులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికరంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతున్నదని, అదే తరహాలో పరిశ్రమలు కూడా భద్రతా ప్రమాణాల విషయంలో అధిక ప్రాధాన్యతను ఇచ్చి సిబ్బంది భద్రతకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమలు వారి టర్నోవర్, లాభాలు తదితర అంశాలతో పాటు పరిశ్రమల భద్రతలో అనుకోని సందర్భాలలో దురదృష్టవశాత్తు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టే విషయంలో ముందుండాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి రెండు మాసాలకు ఒకసారి ఫైర్ మాక్‌డ్రిల్ నిర్వహించడం ఫైర్ సేఫ్టీని పరిశీలించడం అంశాలపై చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల యజమానులు సేఫ్టీ ఆడిట్ విధిగా నిర్వహించి అందుకు సంబంధించిన వివరాలను పరిశ్రమలలో ప్రదర్శించాలన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పక్కాగా ఉండేలా సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు.

ఈ విషయంలో ఫైర్, ఇండస్ట్రీస్ పరిశ్రమల శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్మికుల భద్రతకు సంబంధించి వారి విధులను అనుసరించి తగుశిక్షణను కల్పించాలన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీల వారి మార్గదర్శకాలను ప్రతి పరిశ్రమ తప్పక పాటించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

మిగతా 2లో

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ సంబంధిత జిల్లా అధికారులకు అర్జీల పరిష్కారం నిమిత్తం తగు సూచనలు జారీ చేస్తూ రెవిన్యూ సమస్యలపై సంబంధిత తహసిల్దార్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, ఫోన్ ద్వారా మాట్లాడుతూ అర్జీ దారుల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్‌లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కుప్పం పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో కుప్పం జనసేనా పార్టీ సమన్వయకర్త నరేష్ ఆధ్వర్యంలో సోమ వారం వేడుకలును ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రసన్న తిరుపతి గంగమ్మ ప్రత్యేక పూజలు చేసి కేకులు కట్ చేసి పంచి పెట్టారు.



అనంతరం అభిమానులు అందరూ పెద్ద ఎత్తున కుప్పం నుండి శీగలపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అభిమానులు అందరూ కలిసి శీగలపల్లి గ్రామంలో జనసేనా జెండా ఆవిష్కరణ చేసారు. క్లీన్ ఆంధ్రా గ్రీన్ ఆంధ్రా కార్యక్రమంను నిర్వచించారు. కుప్పం నియోకవర్గంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు పెద్ద ఎత్తున అన్నదానాలు, కేకులు కట్టింగులు, రక్త దాన శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిడిపి ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలయ్య, పవన్ బాటలో నడుద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నందమూరి బాలకృష్ణ. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవడానికి అందరూ ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు పిలుపునిచ్చారు. నందమూరి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని తొట్టంబేడు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆధ్వర్యంలో చెట్లు నాటారు. నందమూరి బాలకృష్ణ సామాజిక సేవా రంగంలో కూడా తన విశిష్ట సేవలు అందిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తన తల్లి స్వర్గీయ బసవ తారకం జ్ఞాపకార్థం అత్యున్నత ప్రమాణాలతో, ప్రపంచస్థాయి క్యాన్సర్ హాస్పిటల్‌ను స్థాపించి ఎంతోమంది క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందించే 'బాలయ్య' హృదయం నిత్యం సమాజ సేవకు తపిస్తుంటుందన్నారు. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన స్థానం ప్రేక్షకుల హృదయాలలో సాధించుకున్న పవన్‌కళ్యాణ్ సామాజిక బాధ్యత ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తిని కలిగిస్తుందని, గడచిన ఎన్నికలలో అద్భుతమైన విజయాన్ని అందుకొని తనకు ఇష్టమైన శాఖలలో ఒకటైన పంచాయతీ రాజ్, అటవీ శాఖల మంత్రిగా తనదైన శైలిలో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్, చిల్లకూరు మణి, బీమాల వెంకటేశ్వర్లు, సునీల్, హేమ భూషణ్, షేక్ జిలానీ, గణేష్, శివ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి : మాజీ ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవ స్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసుల ఆద్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కులమతాలకతీతంగా అందరూ పూజించే దేవుడు మన వైయస్ రాజశేఖర్ రెడ్డి. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడడం కోసం తన చివరి శ్వాస వరకు పనిచేసిన మహానేత డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. దేవస్థానం మాజీ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహంకీ పాలాభిషేకం చేసి పేదలందరికీ కూడా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు బర్రి హేమభూషణ్ రెడ్డి, ఉన్నం వాసుదేవనాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి,పగడాల రాజు, మధుసూదన్ రావు (చిట్టి), కోవి చంద్రయ్య నాయుడు, ఉత్తరాజి శరవణ, పటాన్ ఫరీద్,శివకుమార్ యాదవ్, మొద్దుమూడి రవి,ఫజల్, అరిఫ్, సాగిరభి, పుట్టా లీలావతి, జయరామయ్య, కొల్లూరు హరి నాయుడు, ఆర్కార్డ్ శేఖర్, జగదీశ్వరయ్య, చింతామణి పాండు,లీలా, పులి రామచంద్ర, సేన్నీరు కుప్పం శేఖర్, తీగల చిన్న, శ్రీవారి సురేష్, రెడ్డి, పెరుమాళ్, సందీప్, కిరణ్, మొగరాల గణేష్,పసల కృష్ణయ్య, గాదిపాకుల కిరణ్, యానాదయ్య, ధన, మస్తాన్, ఆషాకిరణ్, అస్లాం, టైలర్ శ్రీను, నరేంద్ర, మునిరెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, హరి యాదవ్, రంగయ్య, గురు నాగరాజు, ఎల్ఐసి నాగరాజు, నారాయణరెడ్డి, జిలాని భాష, పూడి రవి, చెవిరెడ్డి మదుస్తుదన్ రెడ్డి, డిల్లి బాబు, యోగ, పసల రమణయ్య, కామి వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనివాసులు, కంచి గురవయ్య, జయ కృష్ణా, పెరుమాళ్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, గిరి రెడ్డి, డాక్టర్ శంకర్, రాఘవులు, కళ్యాణ్, గఫూర్, సుధాకర్ రెడ్డి, అమ్మపాలెం చిట్టి,దేవి, రాజా, మని, రామచంద్రపురం షరీఫ్, రవి, గురునాథరెడ్డి, వసంత రావు పాల్గొన్నారు.



# విచ్చల విడిగా వె లసిన ప్రైవేటు మెడికల్ ల్యాబ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నారు. మరికొన్నింటిని ఆసుపత్రులకు సంబందం లేకుండా స్వతంత్రంగా కొందరు వ్యక్తులు ఏర్పాటు చేసుకొని యథేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు.

**అమలు కాని నియమావళి...** నియోజకవర్గ స్థాయిలో చాలా ల్యాబ్‌లలో, ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలంటే నిబంధనల ప్రకారం నిర్ణీత అర్హతలు గల వైద్యులు తప్పనిసరిగా ఉండాలి. ప్రతీ ల్యాబ్ వైద్యుని పర్యవేక్షణలో నిర్వహించాలి. చిన్నపాటి ల్యాబ్ ఏర్పాటు చేయాలన్నా కనీసం ఎంబీబీఎస్ అర్హత గల వైద్యుడి పర్యవేక్షణ ఉండాలి. పెద్దపెద్ద స్థాయిలో ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలంటే ఫాథాలోజిస్టు, రేడియాల జిస్టు, మైక్రోబయోలాజిస్టు తదితర అర్హత గల వైద్యుడు ఉండాలి. వీరికి సహాయకులుగా ల్యాబ్ టెక్నీషియన్లు వ్యవహరించే వీలుంది. ల్యాబ్ నిర్వహణకు డిప్లొమా, డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వ్యక్తులు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా చాలా చోట్ల ప్రైవేటు ఆసుపత్రులకు అను బంధంగా పలు ల్యాబ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత ఆసుపత్రి వైద్యుడి పేరిట ఇతర వ్యక్తులే నడుపుతున్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తులు మెడికల్ ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పలువురు వ్యక్తులు ఆసుపత్రులకు అనుబందంగా లేకుండా ల్యాబ్‌లు పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగానే నిర్వహిస్తున్నారు.

**మెడికల్ ల్యాబ్‌ల దందా...** కుప్పం పట్టణంలో చాలాల్యాబ్‌లకు అసలు అనుమతులే లేవని కొంతమంది వైద్యులు,ప్రముకులు వెల్లడిస్తుండడం గమనార్హం. అర్హత లేని వారు అనధికారికంగా ల్యాబ్‌లు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. కుప్పం ప్రాంతంలో అనధికారిక మెడికల్ ల్యాబ్‌లు, డయోగ్న స్టిక్ సెంటర్లలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అవసరం ఉన్న లేకున్నా టెస్ట్‌లను వైద్యులు సూచించడంతో అందినంతా దండుకుంటున్నాయి. రూ.వందలు, వేలల్లో ఫీజులు లాగుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే పరీక్షలు చేయించుకుంటే మీకే మంచిదని వైద్యులు ఉచిత సలహాలు ఇస్తున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా వీరి దోపిడి సాగుతూనే ఉంది. వైద్యులకు కమీషన్లు ముట్టజెప్పుతూ అక్రమంగా దందా నిర్వహిస్తున్నారనే విమర్శ వ్యక్తమవుతోంది.

**కంటి తుడుపు చర్యలు...** మధ్యతరగతి, పేదలను దోచుకుంటున్నట్లు పక్క ఆధారాలతో నిబంధనలు విరుద్ధంగా కొన్ని అనుమతి లేని ల్యాబ్‌ల నుండి బయటపడుతున్న జనం నుండి ఫిర్యాదులు వస్తున్నా అధికారులు దాడులు నిర్వహించి అటువంటి వాటిని సీజ్ చేస్తామని చెప్పినప్పటికీ అది కంటితుడుపు చర్యగానే మిగిలిపోతోంది. ఇప్పటికైనా వైద్యశాఖ ఉన్నతాధికారులు నిబంధన విరుద్ధంగా ధనార్జనే ధ్యేయంగా ముందుకుపోతున్న కొన్నీ ప్రైవేట్ ఆసుపత్రులపై, అనుమతి లేని ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో విషాదం
## బ్యానర్లు కడుతూ ఒకరు మృతి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో సోమవారం అనుప్పల్లిలో విషాదచాయలు అలుముకున్నాయి. విద్యుత్ షాక్‌తో బత్తల గోపి(40) మృతి చెందాడు స్థానికుల వివరాల మేరకు అనుప్పల్లి కుండలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన ఏర్పాట్లలో భాగంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు 11కెవి విద్యుత్‌తీగలకు షాక్ తగిలి బత్తల గోపి మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన బొడ్డు మధు రాయల్ తీవ్ర గాయాలతో రొయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎస్సై రామాంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులను విచారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పరిశ్రమల్లో భద్రత ప్రమాణాల నిర్వహణకు యాజమాన్యాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమలలో ప్రధానంగా ప్రమాదాల నివారణ చర్యలపై యాజమాన్యం ముందస్తు చర్యలు చేపట్టాలని ఇందుకు సంబంధించి విపత్కర పరిస్థితి ఎదుర్కొనేందుకు అవసర మైన ప్రణాళికను సిద్ధంగా చేసేందుకు ఇందుకు సంబంధించిన అవసరమైన ఎక్విప్మెంట్, మేనేజ్మెంట్ సిస్టం, సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాలను సంబంధిత అధికారుల సమన్వయంతో సిద్ధం చేసుకుని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు భద్రత ఏర్పాట్లపై చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి జిఎండిఐసి చంద్రశేఖర్ జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓంకార్, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ 56వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వాకాడులోని అశోక పిల్లర్ సెంటర్లో మండల జనసేన కన్వీనర్ రౌతు శివ కోటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 50 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గూడూరు నియోకజవర్గ నాయకులు పాపారెడ్డి, పురుషోత్తంరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మధు రెడ్డి, టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి, నంద గోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు బత్తిన ప్రమీల సమక్షంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజులు పురస్కరించుకొని భారీ బర్తడే కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. వాకాడు బజార్ పవన్ కళ్యాణ్ అభిమాని ఎన్ఆర్ఐ బాలు సౌజన్యంతో బాలు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్ర, మున్నా, సత్తి, గయాజ్, సల్మాన్ పవన్ కళ్యాణ్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించి భారీ కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుంచం దయాకర్, తీపలపూడి రమణయ్య.సంపత్ కుమార్, శ్రీహరి, జనసేన నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలోని పునబాక గ్రామంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయ్‌శ్రీ, టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం,జనసేన పార్టీ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆదేశాలు మేరకు పెళ్లకూరు మండల జనసేన పార్టీ యువ నాయకులు తాళ్ల రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య హాజరయ్యారు. డిప్యూటీ సీయం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసి ఒకరికొకరికి పంచి పెట్టుకుంటూ ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమేయం ఎంతో ఉందన్నారు. ఒక కానిస్టేబుల్ కొడుకు నుండి, ఒక హీరో తమ్ముడు నుండి సినీ రంగంలో ఎన్నో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని నేడు ఉప ముఖ్యమంత్రి అవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు రానున్న రోజుల్లో మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మల్లాం,టీడీపీ సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, సిద్దలయ్య నాయుడు,కలపాటి సురేష్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు రాపూరు పరుశరామ్, స్థానిక టీడీపి నాయకులు వేలూరు హరి నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్, మురళీ, బూషణం పునబాక జనసైనికులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట పట్టణంలోని వై.యస్.ఆర్ సర్కిల్లో వై.యస్.ఆర్ విగ్రహానికి సోమవారం దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు పూల మాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ వీదు శ్రీనివాసులు (వాసు) వి.కోటమేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి.యన్.లక్ష్మమ్మ, వి.కోట మండల ఎంపీపీ యువరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పంచాయతీ కన్వీనర్లు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని నేలపల్లి కూడలి వద్ద గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల నాయకులు, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు, పథకాలను స్మరించుకొని నివాళులర్పించారు. జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరకాలం చెరగని ముద్ర వేసిన గొప్పనేత వైఎస్సార్ అని ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా.. ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉన్నారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేసి.. రైతుల కళ్లలో వెలుగులునింపారని కొనియాడారు. ఐదు సంవత్సరాల 3 నెలలపాటు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నా.. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేశారన్నారు.



## నారాయణ వనంలో అన్నదానం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ నారాయణ వనంలో వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం సత్యవేడు సమన్వయకర్త నూక తోటి రాజేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నూక తోటి రాజేష్ మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైయస్సార్ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసారన్నారు. రాజన్న సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం కెవిబి.పురం, బిఎన్ కండ్రిగ మండలాల్లో వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజేష్ వెంట కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.



## చవితి ఉత్సవాలకి అనుమతులు తప్పనిసరి: డీఎస్పీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు పోలీసు అధికారి, తహసీల్దారు,విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కుప్పం డీఎస్పీ పార్థసారథి తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలగకుండా అల్లర్లకు అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఆయా ఉత్సవ కమిటీ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలను వివరిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు కొన్ని నిబంధనలు పాటించాలని కోరారు. చిత్తూరు జిల్లా కలెక్టరు ఆదేశాలతో సోమవారం కుప్పం డిఎస్పీ పార్థసారథి అధ్యక్షతన గణేష్ ఉత్సవకమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవ విగ్రహాలను ఉంచువారు తప్పనిసరిగా తహసీల్దార్, ఫైర్ డిపార్ట్మెంట్, విద్యుత్ శాఖ, పోలీస్ వారి అనుమతులుపొంది గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. గణేష్ విగ్రహం పెట్టే సదరు జరుపు స్థలం ఫోటో, లొకేషన్ ఫోటో జతపరచి అనుమతులు పొందాలన్నారు. ఉత్సవం జరుగు సమయంలో ఎలాంటి ఘర్షణలు, గొడవలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చిట్టిబాబు, అగ్ని మాపకశాఖ, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.



# రాజీవ్ నగర్‌లో రెవెన్యూ అధికారులు విచారణ

### గత వైసీపీ చోటా నాయకుల కబ్జాలపై సర్వే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో తిరుపతి జిల్లా కలెక్టర్, శ్రీకాళహస్తి ఆర్డిఓ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. మొత్తం 35వార్డులకు గాను సుమారు 300మంది రెవెన్యూ సిబ్బంది వార్డుల వారిగాసర్వే నిర్వహించారు. 100 కుటుంబాలకు ఇద్దరు రెవెన్యూ అధికారులను ఏర్పాటు చేశారు. వారు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. లబ్ధిదారులు ఇచ్చిన వివరాలను తీసుకున్నారు. కొంతమంది లబ్దిదారులు 20సంవత్సరాలు తర్వాత నా ప్లాటు అని రాజీవ్‌నగర్‌కు చేరుకోవడం జరిగింది. కొంతమంది విక్రయించిన వాళ్లు తిరగబడి కొనుగోలు చేసిన వారిపై తిరగబడుతున్నారు. కొనుగోలు చేసిన వారు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇల్లులు నిర్మించుకున్నారు. గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో సుమారు 3000మందికి అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఇంటిస్థలం లేని వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది. అందులో కొంతమంది భవనాలు నిర్మించుకోవడం జరిగింది. ప్రధానంగా వైఎస్ఆర్ పార్టీ పరిపాలనలో కబ్జాలపై సమగ్ర విచారణ చేపట్టారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో లబ్దిదారులు ఎవరు లేకపోవడం వలన సర్వే టీంలు సమాచారాలు సేకరించలేక అవస్థలు పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్‌నగర్‌లో పట్టాలు మంజూరు చేసిన వెంటనే మూడు సంవత్సరాలు లోపు ఇల్లు నిర్మించకపోతే రద్దు చేయబడుతుందని రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టాలో పొందుపరిచి ఉన్నది. శ్రీకాళహస్తి రెవెన్యూ అధికారులు రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేక విధిలేని పరిస్థితులలో సర్వే నిర్వహించారు. రాజీవ్‌నగర్‌లో ప్రధానంగా మున్సిపాలిటీ ఉద్యోగులు కొంతమందిని, హౌసింగ్ అధికారులు కొంతమందిని, గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు, మాజీ కౌన్సిలర్లపై పలు ఉపయోగాలు ఉన్నాయి. గత పరిపాలనలో కొంత మంది వైయస్సార్ పార్టీ నాయకుల మీద పలు అభియోగాలు ఉన్నాయి. రాజీవ్‌నగర్ ఏర్పాటు అయినప్పటి నుండి సుమారు పదిమంది తహసీల్దార్లు శ్రీకాళహస్తి పట్టణం తహసీల్దారులుగా పనిచేశారు. వారందరూ వారికి తోసిన విధంగా ఇంటి నివాస స్థలం పట్టాలు ఇవ్వడం జరిగింది. వాటిపై ఏమాత్రం ఎంక్వైరీ చేయడం లేదు. వాటిపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు బయటకు రావడం జరుగుతుంది. రాజీవ్ నగర్ లో గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో శ్రీకాళహస్తి పట్టణం రెవెన్యూ అధికారులు సుమారు 300 మందికి 50వేల లెక్కన వసూలు చేసి కరెంటు మీటర్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. వారిపై చర్యలు తీసుకోవడం లేదు. రాజకీయ ఒత్తిడీలు తట్టుకోలేక సర్వే నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా రాజీవ్‌నగర్‌లో గత 20 సంవత్సరాలుగా విక్రయించిన పలు డిపార్ట్మెంట్లో అధికారులపై చర్యలు తీసుకొని వాస్తవాలు బయటపడతాయని పలువురు కోరుతున్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో జనసేన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసేన నాయకులు. అనంతరం ఎన్టీఆర్‌సర్కిల్ వద్ద కేక్‌కటింగ్ నిర్వహించి అన్నదానంతో పాటు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చెట్లు నాటే కార్యక్రమం జనసేన నాయకులు రెడ్డి భాస్కర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏం.రంగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు పాల్గొన్నారు. టిడిపి నాయకులు రంగనాథ్ మాట్లాడుతూ సినీ రంగంలోనే కాదు రాజకీయ రంగంలో కూడా తనదైన స్టైల్‌లో పేరు ప్రతిష్టలు పొందిన పవన్ కళ్యాణ్ గారికి. 51వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని. అటు సినిమా రంగంలోనే కాదు రాజకీయ రంగంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటుచేసిన రెడ్డి భాస్కర్, జనసేన నాయకులకు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరి ధనుంజయ్ గౌడు. బాబు కుప్పు స్వామి, ప్రసాద్ దేవా షణ్ముగ, టిడిపి నాయకులు నాసిర్ భక్తవత్సలం, గుణశేఖర్ పాల్గొన్నారు.



# జనం గుండెల్లో సంక్షేమ శ్రామికుడు వైఎస్సార్ : పోలంరెడ్డి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ప్రజల గుండెల్లో సంక్షేమ శ్రామికుడు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి మహానేత స్వర్గీయ డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రమైన పెళ్లకూరు లో సోమవారం నాడు మహానేత వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలను మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్రసహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాలు మేరకు వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి టెంకాయలు కొట్టి జోహార్ వైయస్సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నది ఐదు ఏళ్ల మూడు నెలలే కాని మంచి చేయాలన్న మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చోనని ఆ కొద్ది కాలంలోనే నిరూపించిన ఘనత మాజీ సీఎం మహానేత స్వర్గీయ డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని వారు కొనియాడారు. వరుస ఓటములతో 2003 నాటికి కాంగ్రెస్ జీవచ్ఛవంలా మారిన తరుణంలో వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి మండుటెండలో 2003 ఏప్రిల్ 9న ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర ప్రారంభించారని తెలిపారు. మండుటెండలో 1,475కి.మీ. నడిచి ప్రజల యొక్క బాధలను తెలుసుకున్నారన్నారు. పాదయాత్రతో కాంగ్రెస్‌కు జీవం పోసి 2004లో ఇటు ఉమ్మడి రాష్ట్రంలో, అటు కేంద్రంలోనూ అధికారంలోకి తెచ్చారని తెలిపారు 2004మే 14న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వేదికపై నుంచే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ఫైలుపై తొలి సంతకం చేసి రూ.1,100 కోట్ల వ్యవసాయ విద్యుత్ బకాయిలను మాఫీ చేశారన్నారు. దాదాపు 35 లక్షలకు పైగా పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందించారని తెలిపారు. 2004 మే 14 నుంచి 2007జూన్ 26వరకు సీఎం రిలీఫ్‌ఫండ్ కింద రూ.168.52 కోట్లను వైయస్సార్ విడుదల చేశారన్నారు. అనంతరం ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, 108, 104 సర్వీసులను రాష్ట్ర ప్రజల కోసం ప్రారంభించారన్నారు. ఆయన తెచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకంతో లక్షలాది పేద విద్యార్థులకు మేలు జరిగిందని జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం.. తాడేపల్లిగూడెంలో ఉద్యానవర్సిటీ, తిరుపతిలో పశువైద్య కళాశాల, హైదరాబాద్లో ఐఐటీని ఏర్పాటు చేశారన్నారు. బాసర, ఇడుపులపాయ, నూజివీడు వద్ద ట్రిపుల్ ఐటీలను నెలకొల్పారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైస్సార్సీపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాల సోమశేఖర్ రెడ్డి, పునబాక ఎంపిటిసి కన్నలి కుమార్‌స్వామి, నాయకులు రఘునాయుడు, మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, లింగం నాయుడు, రాజా రెడ్డి, పరంధామనాయుడు, సతీష్ రెడ్డి, పెళ్లూరు అనిల్ రెడ్డి, రమణా రెడ్డి, అట్ల గోపాల్, బండి బాలు, మోహన్, కన్నలి బాలాజీ, మునిరాజ, కృష్ణయ్య, అశోక్ పాల్గొన్నారు.



## శివయ్య సేవలో నందమూరి రామకృష్ణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి స్వామి వారి దర్శనార్థం నందమూరి రామకృష్ణ విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణకే ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం

**- కుప్పం ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన నేత సీఎం చంద్రబాబు**

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు టిడిపి కుప్పం నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. కుప్పం మండలం కంగుంది పంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం, కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, శాంతారామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు.




కంటిరోగులను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆప్యాయంగా పలకరిస్తూ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసినప్పుడు, బాబుకి అండగా నిలబడి, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు కారణం పవన్ కళ్యాణ్



అని తెలియచేసారు.పవన్ కళ్యాణ్ నిత్యం జనం కోసం పరితపిస్తారని, జనం కోసం నిలబడతారని అందుకే జనసేన పార్టీ స్థాపించారని చెప్పారు. అంతే కాకుండా పార్టీ పెట్టిన 10 సంవత్సరాలు అధికారంలోకి రాకపోయినా ఎన్నోకష్టాలకు ఎదురునిలపడ్డారని తెలియ చేసారు. 2024 ఎలక్షన్లలో జనసేన పార్టీకి ఇచ్చిన 21 సీట్లని గెలిపించుకుని 100% విజయాన్ని సాధించారు అనిచెప్పారు. తరువాత కేక్ కట్ చేయడం జరిగింది,అనంతరం అన్నదాన కార్యక్రమం నందు పాల్గొన్నారు. తరువాత నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ నందు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.పై కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జ్ వర్యులు శ్రీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మాజీ చైర్మన్ శిరసంబెటి విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీ, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు గుజ్జలపూడి విజయకుమార్ నాయుడు, పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, దొరవారిసత్రం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, నాయుడుపేట మండల ఇంచార్జ్ అధ్యక్షులు చంద్రా రెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు నెలవల రాజేష్, జనసేన సీనియర్ నాయకులు అట్లా కృష్ణ రావు,నాయుడుపేట జనసేన మండల అధ్యక్షులు గింది సతీష్ ,తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల సేవలో తెలుగు సినీ డైరెక్టర్స్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను శత్రుపురం, మన్యం రాజు, క్యాప్ సినిమాల డైరెక్టర్స్ సోమ సుందరం, భీమాస్ రెసిడెన్సి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ దర్శించుకోవడం జరిగింది. నటుడు కృష్ణ చైతన్య కొరియోగ్రాఫర్ పవన్ విక్కిల కు సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి. ముని చందు, అఖిలు దుశ్శాలవతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.



## గూడూరు నాకు ఎంతో ఇచ్చింది నేనూ ఇస్తా!

**- అభివృద్ధికి ఎపుడూ అండగా ఉంటా**

**- భవిష్యత్‌లోనూ స్థానికులను ఆదరించండి - ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్**

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణ అభివృద్ధికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల దినంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా గూడూరు ప్రజలకు అందుబాటులో ఉంటూ సాధ్యమైనంత వరకు సాయం చేసేందుకు ముందుకు వస్తానన్నారు. గూడూరు తనకు చిన్నతనం నుంచి ఎంతో ఇచ్చిందని తాను గూడూరు అభివృద్ధికి ఎపుడూ ముందుంటానని పేర్కొన్నారు. గూడూరు పట్టణంలో తనపై ఎపుడూ దుష్ప్రచారం చేసేవారని పట్టణ ప్రజలు వారి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి అత్యధిక మెజారిటీ ఇచ్చి రెండవ సారి ఎంఎల్ఏగా గెలిపించారని కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు పట్టణాభివృద్ధికి అందరి సహాయ సహకారాలు తీసుకుంటానని రాజకీయాలకు అతీతంగా అందరితో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు తీసుకుని అందుకనుగుణంగా పని చేస్తామన్నారు. గూడూరులో ఎపుడైనా స్థానికులకే అవకాశం ఇవ్వాలని అపుడే అందుబాటులో ఉంటారని పేర్కన్నారు. పార్టీ కోసం కష్ట పడి పని చేసిన ప్రతి కార్యకర్తకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వరాజు, బిల్లు చెంచురామయ్య, ఇశ్రాయిల్‌కుమార్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేట నడిబొడ్డున గణనాధుడుకి భారీ ఏర్పాట్లు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** గణనాధుడు, ఐదు రోజులపాటు భక్తులకు కనువిందు చేయనున్న బొజ్జ గణపయ్య. పొట్లపూడి రాజేష్. ప్రత్యేక శ్రద్ధతో..భారీ సెట్టింగ్ నడుమ. నాయుడుపేట భక్తులందరికీ అనుకూల వాతావరణంలో ఏకదంతుడి విగ్రహాన్ని.. ఏర్పాటు తిరుపతి జిల్లా నాయుడుపేట నడిబొడ్డున ఉన్న దర్గా వీధిలో.. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న వినాయక చవితి సందర్భంగా భారీ సినిమా సెట్టింగ్ తొ ఇక్కడ వినాయకుడిని ఏర్పాటు చేయడం అందరికి తెలిసిందే...

ప్రతి సంవత్సరం.. ఎస్ జె జ్యువెలరీ అధినేత. పొట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో.. ఐదు రోజులపాటు వినాయక చవితిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు... అంతేకాకుండా ఆ ప్రాంత చుట్టుపక్కల భక్తులకు.. ఆ వక్రతుండ మహాకాయుడిని దర్శించుకోవడం.. ఆనవాయితి అనే చెప్పుకోవాలి. అందుకు తగ్గట్లుగానే భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూర్చి.. నిత్యం పూజలు అందిస్తూ... అత్యంత భక్తిశ్రద్ధలతో ఆ గణేశుడి నిమజ్జనం వరకు.. నియమ నిష్టాలు పాటిస్తారు కార్యనిర్వాహకులు ఈ ఐదు రోజులు కొన్ని వేల మంది ఇక్కడ గౌరీ తనయుడిని దర్శించుకుంటారని నిర్వాహకులు చెప్తున్నారు. అన్ని అనుమతులతో ఈ కార్య నిర్వాహకులు. ఎన్నోవ్యయ ప్రయాసలు పడి.. అన్ని అనుమతులు. తెచ్చుకొని ఇక్కడ సెట్టింగ్ ఏర్పాటు చేస్తారు.. అటు పోలీసు శాఖ వారి నుంచి... ఇటు రెవెన్యూ శాఖవారి నుంచి... అనుమతులు తెచ్చుకున్నారు. హైదరాబాదు నుంచి విగ్రహం. ఒరిస్సా నుంచి సినిమా సెట్టింగ్లూ.. ఇలా అత్యంత ఖర్చుతో కూడుకున్న పని..

అయినా కూడా నాయుడుపేటలో ఆనవాయితీగా వస్తుంది కాబట్టి.. ఎంతమంది ఎన్ని విమర్శలు చేసినా.. భక్తులకు వినూతన రీతిలో ఆది దేవుడి దర్శనం కల్పించాలని. నిర్వాహకుల తాపత్రయం...రోడ్డును అడ్డగించారంటూ రోడ్డును అడ్డగించి.. దేవుని ప్రతిష్టిస్తున్నారు అంటూ కొంతమంది...అంటున్నా ఇక్కడ మాత్రం అలాంటి.. పరిస్థితి ఏది కనపడటంలేదు. వాహనాలు రాకపోకలకే ఇలాంటి అంతరాయం లేదు. పోలీస్ వారి సహకారంతో.. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా.. వారి పర్యవేక్షణలో నిత్యం ఇక్కడ... పహారా కాస్తున్నారు. వీలయితే దైవకార్యాన్ని ప్రోత్సహించాలి గాని ఐదు రోజుల ఈ పండుగకి అరిచి గీ పెట్టడం ఎందుకు అంటూ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, వ్యాపారస్తులు, అంటున్నారు.



## విభిన్న ప్రతిభావంతునికి మోటారు వాహనం

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గుడిపాల మండలం 189- కొత్తపల్లి కి చెందిన పి. సుందర రాజ్ ఆగస్టు 12 న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలసి తనకు రెండు కాళ్ళు లేవని తనకు వాహనాన్ని మంజూరు చేయమని కోరగా మానవత్వంతో స్పందించిన జిల్లా కలెక్టర్ రూ.1.38 లక్షల విలువ చేసే మోటారు వాహనాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరం నందు పి. సుందర రాజ్‌కు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా పెద్ద మనసుతో విభిన్న ప్రతిభావంతుడైన నా బాధను అర్థం చేసుకుని వాహనాన్ని అందజేసినందుకు కలెక్టర్ పి. సుందర రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏ డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలుకు అనుమతులు తప్పనిసరి

- **సింగిల్ విండో ద్వారా ఆన్లైన్లోనే అనుమతులు**
- **బాణాసంచా నిషేధం**
- **అవాంఛనీయ ఘటనలకు ఉత్స కమిటీలదే బాధ్యత**
- **ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి, డీఎస్పీ బి.ఎస్ మూర్తి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ నెల 7 వతేదీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న గణేష్ ఉత్సవాల్లో పందిళ్ళ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని శ్రీకాళహస్తి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి, డీఎస్పీ బి.ఎస్ మూర్తి స్పష్టం చేశారు. సింగల్ విండో విధానం ద్వారా ఆన్లైన్లోనే అగ్నిమాపక, పురపాలక, విద్యుత్ శాఖల నుండి ఏకకాలంలో అనుమతినిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలకు అనుమతులు తీసుకుంటే అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని వివరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం గణేష్ ఉత్సవాల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ, డిఎస్పి సంయుక్తంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల్లో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్ ద్వారా అనుమతులు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఉత్సవకమిటీ విధిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ద్వారా అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాల్లో బాణాసంచా నిషేధిస్తున్నట్లు తెలిపారు. అనుమతి తీసుకోకుండా అవాంఛనీయ ఘటనలు జరిగితే సంబంధిత కమిటీలే విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ గోపి, రూరల్ సీఐ రవి నాయక్, మున్సిపల్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ హలీం బాషా 13 మంది వైసీపీ కౌన్సిలర్లు గత రెండు నెలల ముందట టిడిపిలో చేరుతామని రొంపిచర్ల లోని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో మీడియా సమావేశం నిర్వ హించి అప్పటినుండి ఇప్పటివరకు అలాగే ఉండిపోవడం జరిగింది. టిడిపి నేతలు వారిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పకపోవడంతో మున్సిపల్ చైర్మన్ హలీం బాషా ఆయనతోపాటు 8 మంది కౌన్సిలర్లు మళ్లీ సొంతగూటికి పోవడానికి నిర్ణయం తీసుకున్నారు. వైయస్సార్ పార్టీ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి వారందరిని మళ్లీ పార్టీలోకి రావాలని ఆహ్వానించడంతో సోమవారం వారంతా తిరుపతిలోని పుంగనూరు వైసిపి శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసంలో వైసిపిలో చేరారు. వీరంతా మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేతలు మాపై అక్రమ కేసులు పెట్టి వేధించడంతో మేము వైసీపీ వదిలి టిడిపిలో చేరాలని నిర్ణయించు కున్నాం తప్ప వైయస్సార్ పార్టీలో మాకు ఎటువంటి ఇబ్బందులు లేదన్నారు. అందుకనే మళ్లీ మా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి నాయకత్వాన పనిచేయడానికి వైసీపీలోకి రావడం జరిగిందన్నారు. శ్వాస ఉన్నంతవరకు వారితోనే కలిసి ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## కొండ మల్లీశ్వర స్వామికి పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి సోమవారం విశేష పూజలు జరిగాయి. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని జర్నలిస్టులు డాక్టర్ ప్రసాద్ రెడ్డి, సుబ్బరాయులు, గోవిందులు దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలు చేశారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## సకాలంలో ప్రజా సమస్యల పరిష్కారం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో అందే ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్ చెప్పారు. కమిషనర్ డా. జె అరుణ ఆదేశాల మేరకు సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా టిడ్కో 2 మెప్మా 1 చొప్పున మొత్తం మూడు వినతులు అందాయి. వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, ఎంఈ గోమతి, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరిస్తున్న సహాయ కమిషనర్ ప్రసాద్

## ఘనంగా డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న జనసేన ఇన్చార్జి కోట వినుత చంద్రబాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ డెప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం రామసేతు వంతెన శరవణ మార్ట్ వద్ద జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, అన్నదానం , తొట్టంబేడు మండలం, పొయ్య గ్రామంలో జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధి గ్రామంలో జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, శ్రీకాళహస్తి మండలం, రాచగున్నేరి పంచాయతీ, కోళ్ల ఫారం గ్రామంలో జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, ఏర్పేడు మండలం, ఏర్పేడు పంచాయతీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, రేణిగుంట మండలం రేణిగుంట పట్టణం బస్టాండ్ సెంటర్లో జెండా ఆవిష్కరణ. కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి జెండాకు వందనం చెయ్యడం జరిగింది. రక్త దాన శిభిరం శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీ, రోటరీ క్లబ్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఇంఛార్జి వినుత కోటా భర్త కోటా చంద్రబాబు నియోజకవర్గంలో వందల మంది జనసైనికులు, వీర మహిళలు రక్తదానం చెయ్యడం జరిగింది. లిక్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో క్లీనింగ్ నిర్వహించి, మొక్కలు నాటడం జరిగింది. తొట్టంబేడు మండలం, గురుకుల పాలెం గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. శ్రీకాళహస్తి మండలం, మిట్ట వీధి లో మొక్కలు నాటడం జరిగింది. ఏర్పేడు మండలం మండల ఆఫీసులో క్లీనింగ్ మొక్కలు నాటారు. రేణిగుంట మండలం విప్ప మాను పట్టేడ గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. లిదువ్యాంగు లకు సేవా కార్యక్రమాలు రేణిగుంట మండలం అక్షయ క్షేత్రం దివ్యాంగుల ఆశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి, వారికి స్నాక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## మంత్రి సంధ్యారాణిని కలిసిన జనసేన నాయకుడు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ శ్రీ స్త్రీ, శిశు, సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకృష్ణ అతిథి గృహంనందు మర్యాదపూర్వకంగ కలిసిన గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అన్నామలై, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముని చంద్ర రెడ్డి ఆమెను సన్మానించారు.

## స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ మాజీ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు



**గూడూరు మేజర్‌న్యూస్:** పట్టణంలో స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ మాజి ఛైర్మెన్ పొణక దేవసేనమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొనకా దంపతుల అభిమానులు, నాయకులు,ఉద్యోగులు కార్యాయలంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ షంషీరా, ముని, సాయి తదితరులు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దేవసేనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక సంఘం చైర్ పర్సన్ గా ఆమె అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. స్వచ్ఛాంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదినం సందర్భంగా గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం గూడూరు పట్టణంలోని గమళ్ళపాళెంలో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ అద్వర్యంలో నడుస్తున్న నిరాశ్రయుల కేంద్రంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో దామోదర్ రాజు, వాసుదేవ రాజు, వనిత, ఇమ్రాన్, అశోక్, కబీర్, శివరాం, శ్రీరాంకుమార్, ప్రవీణ్, శ్రీనివాసులు, శ్యామ్, శివాభి చానెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్సార్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడు అని వెదురుకుప్పం మండల వైసీపీ నాయకులు అన్నారు. సోమవారండాక్టర్ వైయస్సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని వెదురుకుప్పంలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ పేదల ఆరోగ్య ప్రదాత, దళితుల ఆరాధ్య దైవం, విద్యార్థుల కు విద్యాప్రదాతగా డాక్టర్ వైఎస్ఆర్ చరిత్రలో నిలిచిపోయారని వారు కొనియాడారు. రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందించారన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బట్టే సుబ్రహ్మణ్యం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హేమ సుందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయముని కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు గోవింద్ రెడ్డి, వెంకటేష్, రామయ్య, పెద్దిరెడ్డి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు వై యస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుప్పం మున్సిపాలిటీలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్దనున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ ఆద్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు గణపతి, నాగరాజు, అరవింద్, గుడి మాజీ చైర్మన్ కుమరేషన్, కో. కన్వీనర్ జయశంకర్, వైయస్సార్సీపి లీడర్లు కార్యకర్తలు పాల్గొని వర్ధంతి నివాళులు అర్పించారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



**పలమనేరు, మేజర్ న్యూస్:** రూరల్ మండలంలోని ఎం కోటూరు గ్రామంలో మండల రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజల కోసంఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనతఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం వైయస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ బుజ్జమ్మ, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ యువరాజ్, తేజ, గోవింద నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని తిరుమలయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం జరిగినమల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని పలు వైద్యశాలలకు చెందిన వైద్య నిపుణులచే పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఈశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ పట్టుబాల కృష్ణారెడ్డి, నాయకులు లోకనాథ్ రెడ్డి, మొగులయ్య, జై చంద్ర, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన ఐడి పార్టీ పోలీసులకు మెడల్స్ ప్రశంసా పత్రాలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని 5 మండలాలకు సంబంధించి వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఐదుగురు ఏఎస్ఐ చిన్ని ఐడి పార్టీ ప్రకాష్ నాయుడు, అల్లావుద్దీన్, శ్రీనివాసులు నాయుడు, మనోహర్ లకు సోమవారం చిత్తూరులో డిజిపి కార్యాలయఆదేశాల మేరకు ఎస్పీ మణికంఠ చందోలు చేతుల మీదుగా మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 2021 - 2022 సంవత్సరాలలో తమ విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 13మంది పోలీసులకు డి.జి.పి. డిస్క్ కమెండేషన్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విజయాలు ఇతర పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని మీ శ్రమ కృషి ఎల్లప్పుడూ గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పోక్సో చట్టం అమలు శాంతిభద్రతల విభాగంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ముఖ్యమైన కేసుల దర్యాప్తులో నేర నిరోధక చర్యల్లో ఆచరణ విధానాల అమలులో పౌరుల రక్షణలో ఈ పోలీసు అధికారులు అత్యుత్తమ సేవలందించారు. వీరు చేసిన కృషి జిల్లాలో పోలీసు వ్యవస్థలో మార్గదర్శకంగా నిలిచింది. ఈ అవార్డులు వీరి ప్రతిభకు నిదర్శనం మరిన్ని విజయాలు సాధించడానికి ప్రోత్సాహకంగా ఉండాలి అని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీలు మహబూబ్ బాష, ఇలియాస్ బాష, ఆర్ఐ. అడ్మిన్ సుధాకర్, ఆర్ఐఎంపిఓ భాస్కర్ తదితరులుపాల్గొన్నారు.









# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- నిర్విరామంగా సాగిన సేవా కార్యక్రమాలు**

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి , జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వారం రోజులు నిర్విరామంగా సాగిన సేవా కార్యక్రమాలు పుట్టిన రోజు వేడుకలతో ముగిసాయి. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. ఉదయం గూడూరు పట్టణంలోని అరుంధతి వాడ నందు పొట్టిశ్రీరాములు పార్క్ లో పారిశుద్ధ్యం మెరుగుపరిచి క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. పార్కులో మొక్కలు నాటి వాటికి నీళ్లు పోశారు.

**చిల్లకూరు మండలంలో:** మండలంలో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని వల్లిపేడు గ్రామంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన ఆద్వర్యంలో ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి మంజిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నందకుమార్, సుధాకర్, చందు, సుబ్రహ్మణ్యం, ముత్యాలయ్య, చంటి, బండి మురళి, బి.ఎపి నాయకులు నాగరాజు, జనసేన నాయకులు పోలుబోయిన మురళి, పెంచలయ్య, ప్రసాద్, గోపాల్, వినోద్, సుబ్బరాయలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. లింగవరంలో గ్రామంలో కార్తీక్, గుమ్మల్లదిబ్బలో కొండూరు మహేష్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ జనసేన జెండా పేదవాడికి అండగా నిలుస్తుందని, పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గ్రామాల్లో సేవా కార్యక్రమాలు జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఓసీ మోహన్, నాగార్జున, సుమన్, సాయి, పెంచలయ్య, సనత్, లింగవరం జనసేనపార్టీ నాయకులు ఇంగిలాల కార్తీక్ దారచరణ్, మహేంద్ర, వై రాములు, రవి,ఇరగరాజు మణి, కాల్తిరెడ్డి రమేష్, సునీల్, బంధేలా కిష్టయ్య, బెనర్జీ, సాయి కిరణ్, నెల్లిపూడి రామ్ మోహన్, కమతం సోమశేఖర్, పోలయ్య, మస్తాన్,హరిబాబు తేజ, అహ్మద్ భాష, వీరాస్వామి, వెంకటేశ్వర్లు, గుమ్మల్లదిబ్బ కాపులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**ఓజిలి, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నా రని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని మండలం కన్వీనర్ పాదర్తి హరి నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఓజిలలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవ్వాల్టి వరకు తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ బ్రతికే ఉన్నారని వైఎస్సార్ పథకాలు ప్రజలు మరిచిపోలేదన్నారు. ఇరురాష్ట్రాల ప్రజల గుండెల్లో ఆయన ఇంకా బతికే ఉన్నార న్నారు.వైఎస్సార్ ది మంచి మనసు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ఆయన లక్ష్యమన్నారు. ప్రతి పేద వాడిని ధనికు డు చేయాలన్న సంకల్పం వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ గాని ఇల్లు లేని వారు అంటూ లేకుం డా చేసేందుకు లక్షల ఇళ్లను కట్టించిన ఘనత వైయస్ రాజ శేఖర్ రెడ్డిది అన్నారు. వైఎస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయి అన్నారు. రైతు సంక్షేమం కోసం 9 గంటల ఉచిత విద్యుత్తును ఇచ్చిన ఘనత, రైతులకు డ్రిప్పు పరికరాలు ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. వైఎస్సార్ రైతు పక్షపాతి అన్నారురైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చి రైతుల పట్ల తనకున్న ప్రేమ ఏంటో చూపించాడన్నారు. రుణ మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఇరు రాష్ట్రాలలో 46 లక్షల పక్కా ఇండ్లు కట్టించి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి,వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయి డు,మహిళా అధ్యక్షురాలు పాక నాటి ప్రవీణ ఎంపీటీసీ రఘు రామరాజు,వైసీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, కొండూరు దామోదర్ రాజు, జరుగు మల్లి బాబురెడ్డి, వెంకట సుబ్బ రాజు,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్. ఖాదర్ భాష ,సర్పంచులు ఎల్లా సురేష్ రెడ్డి, మహేంద్ర రెడ్డి,కొండూరు ప్రభాకర్ రాజు, గోవిందు పోలయ్య, సుబ్బా నాయుడు,ఎద్దు పెంచలయ్య, రామయ్య,ప్రసాద్,సురేష్,కుమార్ నాయుడు ఆజ్మతుల్లా,రాజా రెడ్డి,వేణురెడ్డి,రవి, మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్ రెడ్డి, పరంగి ప్రసాద్, జయరామి రెడ్డి, బెల్లం సుబ్బానాయుడు, చిట్టేటి .తిరుపాలయ్య, అఖిల్‌రెడ్డి, కాజా భాష తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** గాండ్ల మెట్ట కూడలి వద్ద గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ బాలుర హాస్టల్లో వేడుకలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చిందేపల్లి ఎస్టీ కాలనీ పిల్లలకు దుస్తులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీ పిల్లలకు బట్టలు పంపిణీ చేసినట్లు యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ ,వినోద్ లు మాట్లాడుతూ గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు.గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్ అరుణ, వలంటీర్ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**కుప్పం,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎన్.కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ నూలుకుంట ఉన్నత పాఠశాలలో కంటి వైద్య శిబిరంను నిర్వచించారు. ఈ వైద్య శిబిరంను డాక్టర్ సుభాష్ రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కంటి వైద్య శిబిరంలో సుమారు 550 మందికి పైగా సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో, గ్రామ సర్పంచులు, డాక్టర్ సుభాష్ రాజా, డాక్టర్ సుధారాణి, డాక్టర్ జస్వంత్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీ పై ఉలవ విత్తనాలు పంపిణి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలంలో ఖరీఫ్ 2024లో 80 శాతం రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రఖీభా తెలిపారు. మండలంలో ఖరీఫ్ 2024లో వేరుశెనగ పంటసాగు తగ్గినందున , ప్రత్యామ్నాయ పంట సాగుకు గాను ప్రభుత్వం ఉలవ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. నేటి నుండి అన్ని రైతు సేవ కేంద్రాలలో( పెద్దకాప్పల్లి మినహా) రైతులు రిజిస్ట్రేషన్ చేసుకొని నగదు చెల్లించి ఉలవలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశారు. 10 కేజీల ఉలవ బస్తా పూర్తి ధర రూ.870 కాగా ప్రభుత్వ సబ్సిడీ రూ.696, రైతు వాటా రూ.174.భూమి కలిగిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోడానికి ఆధార్, 1బి జిరాక్స్,మొబైల్ ఫోన్ తీసుకొని రైతు సేవా కేంద్రాలకు వెళ్లాలని ఆమె సూచించారు. పెదకాపల్లి రైతు సేవా కేంద్రంలో మాత్రం ఈనెల 6వ తేదీ నుండి రాయితీపై ఉలవ విత్తనాలకు రిజిస్ట్రేషన్ జరుగుతాయని ఆమె చెప్పారు.రైతులందరూ ప్రత్యామ్నాయ పంటగా ఉలవ పంట సాగు చేసుకోవాలని దీనికి సెప్టెంబర్ నెల అనుకూలంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడి సాధించాలని ఆమె కోరారు.

### గౌహతిలో ఉన్న కామాఖ్య దేవిని

## దర్శించుకున్న టీడీపీ నేతలు




**కుప్పం, మేజర్‌న్యూస్:** అస్సాంలోని గౌహతి లో ఉన్న కామాఖ్య దేవి ఆలయం పశ్చిమ గౌహతి ప్రాంతంలోని నీలాచల్ కొండలలో ఉంది. భారతదేశంలోని 51 ముఖ్యమైన శక్తి పీఠాలలో ఇది ఒకటి. గౌహతి కామాఖ్య అమ్మవారిని కుప్పం టిడిపి నాయకులు సోమవారం దర్శించుకొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడిపి అదినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరమ్మ,నారా లోకేష్, నారా బ్రాహ్మణి, నారా దేవన్ష్ అందరూ సుఖ, సంతోషలతో,ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, కౌన్సిలరు సోము, చెక్కునత్తం మణి, సుబ్బు, మురళి, గిరిదర్, మంజు గౌడు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సినీ నటుడు జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలును జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ రూరల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి, పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్, రాయలసీమ ప్రోగ్రాం సెక్రటరీ చైతన్య రాయల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో సోమవారం గోకుల్ సర్కిల్ నందు టపాసులు కాలుస్తూ భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పగడాల రమణ మాట్లాడుతూ ఆంధ్రుల అభిమాన నటుడు జనసేన పార్టీ అధ్యక్షులు ఎంతోమంది రైతులకు ఆర్థిక సాయం అందించి రైతుల పక్షాన నిలిచిన సేవకుడు ఎన్నో కష్టాల నష్టాలను అధిగమించి రాష్ట్ర డిప్యూటీ సీఎంగా రాష్ట్ర ప్రజలకు పరిపాలన అందిస్తున్న కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఆయన ఆ దేవదేవుని ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అలాగే మండలంలోని సుగాలమిట్ట మోదుగులపల్లి సింగర్ గుంట నల్లగుంట్ల పల్లి తండా భీమ గాని పల్లి. తదితర ప్రాంతాల్లో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సి.వి.రెడ్డి శ్రీకాంత్ పోలీస్ గిరి, సుబ్రమణ్యం, రాజు, గంగాధర్, రమణ, హరినాయక్, బాలాజీ నాయక్, బొట్టు శ్రీనివాసులు, వెంకటేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో దివంగత నేత పేదల పక్షపాతి మాజి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులు సమర్పించారు, స్థానిక కార్యాలయం లో ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి అధ్వర్యంలో వర్ధంతిని జరుపుకున్నారు, ముందుగా కకార్యాలయం లోని వైఎస్ఆర్ చిత్రపటానికి అల్లూరు అనిల్ రెడ్డి చేతులు మీదుగా పూలమాల వేసి వైస్సార్సీపీ నేతలంతా కలిసి కొద్దిసేపు మౌనం



పాటించి ఘనంగా నివాళి సమర్పించారు, అనంతరం బస్టాండ్ సెంటర్లోని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూడా అనిల్ రెడ్డి చేతులు మీదుగా పూలమాల వేసి నివాళి సమర్పించారు,ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నంత కాలం పేదల సంక్షేమం కోసం ఆరోగ్య శ్రీ తో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన మంచి మనస్సు ఉన్న నాయకుడు వైయస్ ఆర్ అన్నారు అంతే కాకుండా 108 'విధ్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసి కొన్ని వేల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు అనాటి నుండి ఇప్పటి వరకు ఆ పథకాలు అమలు చేస్తున్నారని అదీ విధంగ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిన ఘనత కూడా ఆయనదే అన్నారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ ,వైసీపీ నేతలు అల్లూరు రమేష్ రెడ్డి, ఐత శ్రీధర్, వాకాటి బాబురెడ్డి,చిలకా యుగంధర్, మునిసిపల్ కౌన్సిలర్లు సర్పంచలు మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిద్దెపై నుంచి పడి ఐదేళ్ల చిన్నారి మృతి



**నాయుడుపేట రూరల్, మేజర్ న్యూస్:** నాయుడుపేట మండలంలోని అయ్యప్ప రెడ్డి పాలెం జాతీయ రహదారి సమీపంలో ఉన్న లేఅవుట్ లో నిర్మాణం జరుగుతున్న ఇంటివద్ద రోసి అనే ఐదేళ్ల చిన్నారి ప్రమాదవశాత్తు మిద్దె పైనుంచి పడి సోమవారం మృత్యవాత పడింది. నక్కల చరణ్ కుమార్తె అయిన రోసి ఆదివారం అక్కడ జరిగిన వివాహ వేడుకల్లో సంతోషంగా గడిపింది. సోమవారం నిర్మాణం జరుగుతున్న ఇంటి మీదకి వెళ్లి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందింది.

## దివంగత వైయస్సార్ కు ఘన నివాళులు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెరిగా మురళీధర్ మాట్లాడుతూ నాయకులు అనేకమంది వస్తూ పోతూ ఉంటారు కానీ ప్రజల గుండెల్లో మరపురాని స్థానం సంపాదించుకున్న వ్యక్తి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ టౌన్ ప్రెసిడెంట్ బొమ్మిడి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ బట్ట గోపి యాదవ్, వైస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తిన విజయ్ కుమార్, ఎంపీపీ బూదురు గురవయ్య,,జడ్పీటీసీ యామిని, సుప్రియ రెడ్డి, సుజనా రెడ్డి, నాయకులు మీరా రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,అశోక్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,,రాజేష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,దొగ్గోలు సురేంద్ర బాబు,శ్రీనాథ్,సురేష్ యాదవ్,రఫీ,కొట్టు అశోక్,బాబు,హర్ష గౌడ్, సతీష్ గౌడ్,సోషల్ మీడియా కన్వినర్ వినోద్ కుమార్,1వ వార్డ్ బూత్ కన్వినర్ బొడ్డు జయరామయ్యా, పురుషోత్తం తరిదరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**వరదయ్యపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలో వరదయ్య పాల్లెం మండల అధ్యక్షులు అంబటి చిరంజీవి యాదవ్ అధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షతన జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగ అన్నదానం, కేక్ కటింగ్ కార్యక్రమం జరిగాయి. ముఖ్య అతిధి క్లస్టర్ ఇన్చార్జ నిర్మల్ కుమార్, టిడిపి యువత లీడర్ హరి కుమార్, టిడిపి లీడర్ సురేష్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వరదయ్య పాల్లెం, ఉప అధ్యక్షులు తులసిరామ్,వీర మహిళ భాను,జనసేన పార్టీ మండల నాయకులు ప్రధాన కార్యదర్శులు యంపళ్ళ వెంకటేష్ ,కేశవ ,వసంత్ కుమార్ కార్యదర్శి :ప్రసాద్, పృధ్వి, పరుశురాం, సంయుక్త కార్యదర్శి మునిరత్న , భాగ్యరాజ్ తదితరులు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని నెన్నూరు,పివి పురం, అనుప్పల్లి గ్రామాల్లో చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల పార్టీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్,మురుగయ్య, తాతిరెడ్డి వెంకటరెడ్డి,యన్ యాగానంధ్ రెడ్డి, సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, బోడిరెడి నిరంజన్ రెడ్డి , కె హరినాథ్ రెడ్డి,కె శంకర్ రెడ్డి శేషాద్రి రెడ్డి, టెండూల్కర్,నెల్లేపల్లి వెంకటేష్, భాస్కర్ యాదవ్, ముచ్చేలి భాస్కర్ రెడ్డి, పురుషోత్తం నాయుడు, ప్రశాంత్ ఇరగమరెడ్డి, గిరీష్ రెడ్డి వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పీఎం విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**పీఎం విశ్వకర్మ యోజన వృత్తి కళాకారులకు దీవెన**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం విశ్వకర్మ యోజన పథకంను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిత్తూరు నగరంలోని ఇరువారం పీహెచ్ కాలనీ న్యాక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీఎం విశ్వకర్మ యోజన కింద తాపీ మేస్త్రీ, కార్పెంటర్ పనులకు సంబంధించి ప్రారంభించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలసి చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం విశ్వ కర్మ యోజన పథకం కింద 18 రకాలైన చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని 2023 సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో ఋణ సౌకర్యం అందించడం జరుగుతుందని, ఈ పథకం ను సరైన రీతిలో అర్హులందరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారికి రూ.15వేలు విలువగల టూల్ కిట్, స్టైఫండ్, లక్ష రూపాయల ఋణ సౌకర్యంతో పాటు అధునాతన పనిముట్లు, ఎలా ఉపయోగించి తమ నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవాలన్నది తెలియజేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం జారీ చేయు ధృవ పత్రం, గుర్తింపు కార్డు అందించడం జరుగుతుందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారిని లక్షాధికారులు చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం కింద రుణాలను పొంది వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, మేయర్‌లు దొరబాబు, కఠారి హేమలత, డిఆర్డిఏ పిడి తులసి, జిఎం డిఐసి చంద్రశేఖర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, ఎల్‌డిఎం హరీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

**అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ నెల 13వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు, పోలీస్ శాఖకు శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ ఏపీ హైకోర్టు వారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 14వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని, కక్షిదారులు అన్ని శాఖలు అధికారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ పోలీస్ ఉన్నతాధికారుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, శ్రీకాళహస్తి డిఎస్పి నర్సింహమూర్తి, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బిఎన్ కండ్రిగ మండల పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అన్ని శాఖల సహకారంతో రాబోయే జాతీయ లోక్‌అదాలత్ విజయవంతం చేయాలని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు/ కేసులు సామరస్యంగా పరిష్కరించుకొని రాజీచేసుకునే వేదిక. ఈ చట్టం ప్రకారం లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు నిర్ణయం సివిల్ కోర్ట్ యొక్క డిక్రీగా పరిగణించబడుతుంది. ఇది అంతిమమైనది అన్ని పక్షాలకు కట్టుబడి ఉంటుంది అప్పిలు ఏ న్యాయస్థానం ముందు ఉండదన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.



# పరిహారం కాదు ఎక్స్ గ్రేషియా కావాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం జియో పరిశ్రమకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కాకుండా ఎక్స్‌గ్రేషియా కావాలని ఏర్పేడు మండలం వికృతమాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాధిత రైతులు ఆర్డీఓ రవిశంకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ వికృతమాల గ్రామ రెవెన్యూలో 1978లో ఏడు మంది రైతులకు 32ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చినట్లు గుర్తు చేశారు. అందులో సంప్రదాయ పంటలు సాగు చేస్తూ వస్తున్నామని తెలిపారు. అయితే 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం జీవో పరిశ్రమ స్థాపన కోసం బలవంతంగా భూ సేకరణ చేసిందని చెప్పారు. కానీ పరిహారం విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం చేశారని వాపోయారు. ఉడతా భక్తిగా పరిహారాన్ని రైతుల ఖాతాల్లో వేసింది తప్పా పూర్తి స్థాయిలో పరిహారం అందించలేదని మండిపడ్డారు. తాము కోర్టును ఆశ్రయించగా పూర్తిస్థాయి పరిహారం (చెట్టు, పుట్ట, బావి, బోరుకు కూడా) అందించాలని 2023లో ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. అయితే రెండేళ్లుగా పూర్తిస్థాయి పరిహారం అందించాలని అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. కరీముల్లా, వెంకటముని, రమేష్, చలపతి, మురుగప్పన్ పాల్గొన్నారు.



# చట్టం ఎవరికీ చుట్టం కాదు

**అధికార మదంతో నియంతల ప్రవర్తిస్తే అనుభవించక తప్పదు**

**చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** అధికార మదంతో వైకాపా నాయకులు గత ఐదు సంవత్సరాలుగా చేసిన తప్పులకు ఈ రోజు జైలులోకి వెళ్తున్నారని నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం మాజీ రెస్కో ఛైర్మెన్ సెంథిల్‌కుమార్ అరెస్టుకు స్పందిస్తూ వైకాపా అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు ఈరోజు జైల్లోకి వెళ్తున్నారని.. అరెస్టు చేస్తే ఏ ఒక్కరు కూడా ఖండించలేదంటే ప్రజల్లో ఏ స్థాయిలో వారిపై వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. చట్టానికి ఎవరు అతీతులు కారని వైకాపా పార్టీ లాగా తప్పుడు కేసులు పెట్టే సంస్కృతి తెలుగుదేశం పార్టీకి లేదన్నారు. గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని, చివరికి నారా చంద్రబాబు నాయుడుని తన సొంత నియోజకవర్గానికి వస్తే అడ్డుపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కుప్పం రెస్కోలో లక్ష్య ముప్పై ఐదు వేలు షర్ హెూల్డర్లు ఉన్నారని.. వారి నోట్లో మట్టి కొట్టి ఉద్యోగాల నియామకాల్లో, ఉద్యోగుల ప్రమోషన్లలో లక్షల్లో డబ్బులు దండుకున్నారని, చివరికి రైతులకు ఇచ్చే ట్రాన్స్ఫార్మర్లలో డబ్బులు దండుకొన్నారన్నారు. ఏతప్పు చేయకపోతే కాణిపాకంలో వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. రేస్కోలో షేర్ హెూల్డర్స్ బాధలను పట్టించుకోకుండా.. ఒక అనామకుడిని ఎందుకు పనికిరాని వ్యక్తిని ఎండిగా నియమించుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపించారు. అందుకు సంబంధించి విచారణ వేగవంతంగా జరుగుతుందని, చివరికి తన పేరుమీదుగా కూడా తప్పుడు స్టేట్మెంట్లు రికార్డు చేసుకున్నారన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా కుప్పంలో గ్రానైట్ దోపిడీకీ పాల్పడ్డారని, పక్క రాష్ట్రాల నుండి బయట వ్యక్తులను తీసుకువచ్చి ఇష్టారాజ్యంగా గ్రెనేట్ కొల్లగొట్టారన్నారు. చంద్రబాబు నాయుడు అభివృద్ధిపైనే దృష్టి పెడతారని కక్ష సాధింపు చర్యలకు తెలుగుదేశం పార్టీ ఏనాడు వెళ్ళదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎ.వి.రవి, శాంతారాం, ప్రతాప్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చిత్తూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో చిత్తూరు లక్ష్మీనగర్‌కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు జేఎంసి శివకుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారీగా కేక్ కట్ చేసి జనసేన, టిడిపి శ్రేణులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే జెఎంసి శివకుమార్, ఎమ్మెల్యే జగన్మోహన్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ఆకాంక్షించారు. జనసైనికులందరూ పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి ఉంటూ, ఆయన వెంట నడుస్తామన్నారు. అనంతరం బలిజ సంఘం ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ వద్ద కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అదేవిధంగా పేదలకు అన్నదానం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ రాయలసీమ జోనల్ కో - ఆర్డినేటర్ పుష్ప, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆరని కవిత, వెంకటేష్, దేవినేని యశ్వంత్, సంతోష్, రఘు, చిత్తూరు కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ పాల్గొన్నారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## అంగన్వాడి కేంద్రంలో పోషణ్ మా అవగాహన సదస్సు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**కార్వేటి నగరం అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఉన్న కార్వేటినగరం పంచాయతీ శివాలయం వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా తల్లుల సమావేశాన్ని సిడిపిఓ పద్మ సునంద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రక్తహీనత, పౌష్టికాహార లోపం రాకుంట, ఎలాంటి ఆహారం తీసుకోవాలి, పుట్టిన బిడ్డ వెంటనే తల్లిపాలు తాగించడం వలన కలిగే లాభాలు గురించి వివరించారు. అంగన్వాడి కేంద్రంలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఇచ్చే బాలామృతం ఎలా ఉపయోగించుకోవాలో కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






## చిరుధాన్యాలపై అవగాహన

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శాస్త్రవేత్త శ్రీలత అన్నారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు పోషకాహారము ఆరోగ్యము పరిశుభ్రతపై అంగన్వాడీ కార్యకర్తలకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్య పోషకాహార తోటలో పెంపకం చిరుధాన్యాలు విలువలు ఆధారిత ఉత్పత్తులు, తక్కువ ఖర్చుతో ఎక్కువ విలువలను కలిగిన ఆహార పదార్థాలను తయారీ మొదలైన అంశాలపై వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ సునంద, సూపర్వైజర్లు ఇందిర అంగన్వాడీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## దివంగత మహానేతకు ఘన నివాళులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కుల మతాల అతీతంగా పేదల ముఖాల్లో చిరునవ్వు చూడడం కోసం తన చివరి శ్వాస వరకు పనిచేసిన దివంగత మహానేత డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి విగ్రహానికి ఎంపీపీ లతా బాలాజీ పూలమాలేసి నివాళులర్పించారు వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులతో కలిసి అనంతరం వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి సుబ్రహ్మణ్యం వైస్ ఎంపీపీ మణెమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, హమీద్ ధనుంజయ వర్మ వెంకటరత్నం, గోపి, దాని, శేఖర్, యాదవ్ సర్పంచులు ఎంపిటీసీలు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మెట్టు ముస్లింల స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని వినతి



**చిట్టమూరు మేజర్ న్యస్:** మండలం మెట్టులోని ముస్లింల స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని సోమవారం సమాచార హక్కు చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కె జిలాని భాషా, స్థానిక నాయకులు శ్రీనివాసులు రెడ్డి ఎంపీడీవో షాలేట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సర్వేనెంబర్ 70-2 లో 90 సెంట్లు భూమిని ఆర్కాట్ నవాబులు ఇనాంగా ముస్లిం స్మశాన వాటికకు భూమిని కేటాయించారని, కాలక్రమంలో కబ్జాకు గురి కావడంతో ఇటీవల స్థానికులంతా కలిసి సర్వే చేయించి, హద్దులు ఏర్పాటు చేశా మని, ప్రహరీ గోడ లేకపోవడంతో కబ్జాతో పాటు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం సమర్పించినట్లు మేజర్ న్యూస్ కు ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** ఎస్ఆర్ పురం మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం పుల్లూరు క్రాస్ 49 కొత్తపల్లి మిట్ట నందు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు అనంతరం డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కూటమి నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అవినీతి లేని వ్యక్తి ప్రజల కోసమే పరితపించే నాయకుడని ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, జనసేన నియోజక వర్గ ఇన్చార్జ్ ఉన్న యుగంధర్ రెడ్డి పుల్లూరు బాబు, రాజశేఖర్ నాయుడు, నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్ జీవన్ కుమార్ గురునాథ సతీష్ సాయి కుమార్ అజిత్, తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

**ఓజిలి, మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని ఎస్ఐ కె. స్వప్న ప్రజలకు సూచించారు. సోమవారం" నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో" మాట్లాడుతూ పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీసు అనుమతి తీసుకోవాలని హెచ్‌టిటిపిఎస్ గణేష్ఉత్సవ్.నెట్‌కు హాయ్ అని టైప్ చేసిన తరువాత ఒక లింక్ వస్తుందని ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఓటీపీ వస్తుందన్నారు. ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారమ్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ పూర్తిచేసి సబ్‌మిట్ చేయాలన్నారు. అనంతరం పోలీసులు విచారణ జరిపి సింగిల్ విండో పద్ధతి ద్వారా పర్మిషన్ మంజూరవుతుందన్నారు. మం డల వ్యాప్తంగా పోలీస్ యాక్టు అమలులో ఉందని, ఎవరైనా ఉల్లం ఘిస్తే సెక్షన్ 32 పోలీస్ యాక్టు ప్రకారం కాని లేదా బీఎన్ఎస్ సెక్షన్ 223 ప్రకారం ఆరు నెలల శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా లేదా రెండూ విధించబడతాయన్నారు.



నిర్వాహకులు ముందుగా పోలీసు అనుమతి తీసు కోవాలన్నారు. రోడ్డుకు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసు కోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గం టల వరకూ మాత్రమే లౌడ్ స్పీకర్లను విని యోగించుకోవాలన్నారు. రాత్రి వేళ మండ పాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనానికి సంబంధించిన రూటు మ్యాప్‌ను ముందే తెలియజేయాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా ఉపయోగించరాదని, డీజే శబ్దాలు, అస్లీల డాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి పూర్తి వివరాలను పోలీస్ స్టేషనుకు అందజేయాలన్నారు.

## మా భూమి మాకు ఇప్పించండి

**: కలెక్టర్‌కు దళితుల వినతిపత్రం**



**వరదయ్య పాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని బత్తలవల్లం గ్రామం దళిత గ్రామ ప్రజలు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మా భూమి మాకు ఇప్పించండి అంటూ నినాదాలతో సమస్య గురించి గ్రామస్తులు కలెక్టర్‌కి వివరించారు. మా గ్రామంలో సుమారు 500 దళిత కుటుంబాలు జీవిస్తున్నాయి. మాకు స్థిర చరాస్థులు లేవు. కూలి చేసుకుని జీవనం సాగిస్తున్నాము. 1960 సంత్సరము నుండి ఓవలగుంట చేలు మా కుటుంబాలు అక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకునే వారిమి. 2009లో అటవీ శాఖ వారు ఇది వారి స్థలం అని మొక్కలు నాటారు. అప్పుడు మా పెద్దలు మేము ఆ మొక్కలు పెరికేసి, రాగి, జొన్న, సజ్జలు, అరులు సాగుచేసేవారిమి. 2008 లో కల్కి గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు, మాకు సంబంధించిన భూములను, ఆలయ ప్రారంభము కొరకు, వచ్చే భక్తుల సౌకర్యం కొరకు గ్రామ ప్రజలు, పెద్దల సమక్షములో అద్దెకు తీసుకున్నారు. ఆ భూములు వారి ఆక్రమణలో ఉంది, వాటిని ఇప్పించండి. ప్రస్తుతం మా గ్రామం అనుకుని ఉన్న మేత బీడు సర్వే నెంబర్ 7లో 147 ఎకరాలు, 6,8,9, లో సుమారు 300ఎకరాలు అటవీ అధికారులు ఈ భూమిని ఆక్రమించి సంస్థ లకు కట్టబెట్టడానికి ఒక పథకం ప్రకారం చేస్తున్నారు అని మా అనుమానం. ఈ విషయం పై తమరు తగు చర్యలు తీసుకోవాలని, మా భూములు మాకు ఇప్పించగలరని కలెక్టర్ గారికి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ త్వరలోనే అటవీశాఖ రెవెన్యూ శాఖలతో కలిసి ఉమ్మడి సర్వే నిర్వహించి మీకు న్యాయం చేస్తానని తెలపడం జరిగింది.

## కన్నబాబుకు శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం ఆమందురు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కన్న బాబు యాదవ్ గుండెపోటుతో మరణించడం జరిగింది. వారి పార్థివ దేహానికి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. మండల పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్ రెడ్డి. నాగేశ్వరరావు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి. మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్ రెడ్డి. పార్లమెంట్ బిసి ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం. మండల యువత బిసి సెల్ అధ్యక్షులు గుణ యాదవ్. సదా శంకర్. సుధాకర్ రెడ్డి. సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, యువ నాయకులు నెలవల రాజేష్, ఏఎంసీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దివాంగునికి వీల్ చైర్ బహూకరణ



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో. ట్రస్ట్ చైర్మన్ శ్రీ రాజినేని శ్రీనివాసులు నాయుడు ఆదేశాల తో. సోమవారం గూడూరు రూరల్ మండలం సంతదాసు పల్లి గ్రామానికి చెందిన. బైనబోయిన వెంకటరమణయ్య. జ్యోత కుమారుడు బైనబోయిన సుధీర్ వీల్ ను బహకరించారు. వయస్సు 18 సంవత్సరాలు ఎటువంటి చలనం లేకుండా మంచానికి పరిమితమైఓ ఉన్నందున వీల్ చైర్ కావాలని రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ కి సంప్రదించగా చైర్మన్ రాజినేని శ్రీనివాసులు నాయుడు చెప్పిన వారం రోజుల్లో వీల్ చైర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజనేని రామానాయుడు ట్రస్టు ప్రతినిధులు రాజనేని రామానాయుడు. తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి పేపళ్ల అమరయ్య నాయుడు. ట్రస్టు ప్రతినిధి బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక మార్కెట్ కమిటీ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు మాజీ శాసనసభ్యులు ఎన్ వెంకటేగౌడ ఆదేశాల మేరకు స్థానిక వైసీపీ నాయకులు కౌన్సిలర్లు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా విలేకరులతో మాట్లాడుతూ... వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, ఎస్ కె ఎస్ జాఫర్, నరేష్, సిఎస్ నవీన్, నాగరాజా, వీరభద్ర, కమల్, రవి, శ్యామ్, శ్యామ్ సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**పలమనేరు, మేజర్ న్యూస్:** చెన్నై బెంగళూరు జాతీయ రహదారి ప్రక్కన సరస్వతి కేఫ్ హోటల్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ లోని పేద ప్రజల కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని వెంకటరమణ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి జె సి బాబు, కార్యదర్శి, కౌన్సిలర్ అక్కం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.